బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసిన ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, చిరుమర్తి లింగయ్య, రవీంద్రనాయక్ తదితరులు

కేఆర్ఎంబీపై పోరాటం!

- ప్రాజెక్టుల అప్పగింతతో నష్టం
- పోరాటానికి త్వరలో కార్యాచరణ
- కేసీఆర్‌తో పలువురు నేతల భేటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ): తెలంగాణకు నష్టం చేకూర్చేలా కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించటంపై పార్టీ పరంగా పోరాటం చేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. శనివారం పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు నందినగర్‌లోని నివాసంలో ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగించడం వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, దీనిని గట్టిగా వ్యతిరేకించాలన్నట్టు తెలిసింది. ఇందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని కూడా అన్నట్టు సమాచారం. రెండు, మూడు రోజుల్లోనే మరోసారి సమావేశం ఏర్పాటు చేసి, విస్తృతంగా చర్చించి, కార్యాచరణ రూపొందిద్దామని చెప్పినట్టు తెలిసింది. కేసీఆర్‌ను కలిసిన వారిలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ మంత్రులు జగదీశ్‌రెడ్డి, సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ వెంకట్రామ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, చిరుమర్తి లింగయ్య, రవీంద్రనాయక్, పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు. ప్రముఖ సినీ నిర్మాత దిల్‌రాజు కూడా కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఆంధ్రా వాల్మీకి రామాయణంలో చందాప్రయోగం పుస్తకాన్ని సీఎం మాజీ సీపీఆర్వో వనం జ్వాలా నర్సింహారావు అందజేయగా, సమకాలిన ఆంధ్రప్రదేశ్ రాజకీయాల మీద రచించిన ది దక్కన్ పవర్‌ప్లే, మూడు దారులు పుస్తకాలను పాత్రికేయుడు దేవులపల్లి అమర్ అందజేశారు.

దామగుండంలో నేవీ రాడార్ వద్దు

- మరో ప్రాంతానికి మార్చండి
- లోక్‌సభలో చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి

వికారాబాద్, ఫిబ్రవరి 3 (నమస్తే తెలంగాణ) : వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం పూడూరు మండలం దామగుండంలో నేవీ రాడార్‌ను నిర్మించరాదని, దీన్ని వేరే చోటుకు మార్చాలని చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి శనివారం లోక్‌సభలో ప్రస్తావించారు. ఈ విషయంలో కేంద్ర రక్షణ శాఖ పునరాలోచన చేయాలని కోరారు. పార్లమెంటులో 377వ నిబంధన కింద ఆయన ప్రత్యేకంగా ఈ అంశాన్ని ప్రస్తావించి.. నేవీ రాడార్ వల్ల కలిగే దుష్ఫలితాలను వివరించారు. రాడార్ స్టేషన్ ఏర్పాటు వల్ల 400 ఏండ్ల పురాతనమైన రామలింగేశ్వర దేవాలయం, విలువైన అటవీ, ఔషధ వృక్షాలు కాలగర్భంలో కలిసే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. దాంతోపాటు రాడార్ ఏర్పాటు వల్ల ప్రజల్లో అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నదని స్థానికుల్లో ఎన్నో అనుమానాలు నెలకొన్నాయని తెలిపారు. పూడూరు మండల ప్రజానీకం నుంచి తీవ్రమైన అభ్యంతరాలు వస్తున్నట్టు ఆయన సభ దృష్టికి తెచ్చారు. స్థానికుల ఆందోళనలను పరిశీలించి కేంద్ర రక్షణ శాఖ తన నిర్ణయాన్ని మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. నేవీ రాడార్ స్టేషన్‌ను దామగుండం నుంచి మరో అనువైన ప్రదేశానికి మార్చాలని రంజిత్‌రెడ్డి కోరారు.

కొమురవెల్లి బ్రహ్మోత్సవాల్లో నేడు మూడోవారం

- ముగిసిన పట్నం, లష్కర్ వారాలు

చేర్యాల, ఫిబ్రవరి 3 : సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లన్న బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నేడు 3వ ఆదివారం కావడంతో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలిరానున్నారు. సుమారు 50 వేల మంది వరకు భక్తులు రానున్నట్టు అధికారులు అంచనా వేశారు. స్వామి వారి క్షేత్రానికి వచ్చిన భక్తులు మల్లన్నను దర్శించుకోవడంతోపాటు పట్నం వేసి బోనం సమర్పించుకుంటారు. మహామండపం, గంగరేగు చెట్టు ఆవరణతో పాటు బస చేసే గదుల వద్ద పట్నాలు వేస్తారు. స్థానిక గుట్టపైన ఉన్న ఎల్లమ్మకు బోనం సమర్పిస్తారు. అనంతరం కొండపోచమ్మ, నల్లపోచమ్మ ఆలయాల్లో బోనాలు సమర్పిస్తారు.

Skill India

భారత ప్రభుత్వం
స్కిల్ డెవలప్‌మెంట్ & ఎంట్రప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వశాఖ
డైరక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్
టీచర్స్ ట్రెయినింగ్ స్కిల్ డెవలప్‌మెంట్ & ఎంట్రప్రెన్యూర్‌షిప్
NSTI, రామంతాపూర్, హైదరాబాద్-500013

2024 కొరకు CTS (ITI) ప్రవేశ ప్రకటన

మీరు పేర్కొన్న ప్రకారం వివిధ ట్రేడ్‌ల CTS (ITI) కోర్సులలో ప్రవేశం కొరకు 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి: దరఖాస్తు పూర్తి వివరములకు QR కోడ్ స్కాన్ చేయండి లేదా https://forms.gle/kmYjCLL3ewWZUJqA8 లింక్ వినియోగించండి. మరిన్ని వివరాల కొరకు మా వెబ్‌సైట్ https://nstihyderabad1.dgt.gov.in సందర్శించండి మరియు భౌతిక దరఖాస్తును NSTI-రామంతాపూర్, హైదరాబాద్ వద్ద కూడా దాఖలు చేయవచ్చును.

అందుబాటులో కోర్సులు:

క్ర.సం.	వెస్టిబ్యూల్ పేరు	ట్రేడ్ పేరు	NSQF	వ్యవధి	అర్హత	సీట్ల సంఖ్య
1	NSTI (R)	ఫ్రాన్స్ టెక్నీషియన్	లెవెల్ – 3	6 నెలలు (మార్చి-ఆగస్టు)	10వ తరగతి పాస్	24
2	NSTI (R)	రెయిల్వే ఫ్లైఓవర్ ఎయిర్ బ్రాస్/బ్రోన్జ్ ఫ్లైఓవర్	లెవెల్ – 3	6 నెలలు (మార్చి-ఆగస్టు)	10వ తరగతి పాస్	48

అడ్మిషన్ సంప్రదింపులకు

కోర్సు ఫీజుల వివరాలు

ఫీజు స్వభావం	జనరల్ రెజిస్టర్డ్ & OBC రిటర్న్డ్ కొరకు ఫీజు	SC/ST/EWS/PH కొరకు ఫీజు
రిజిస్ట్రేషన్ ఫీజు	రూ. 50/-	లేదు
అడ్మిషన్ ఫీజు	రూ. 100/-	రూ. 25/-
ట్యూషన్ ఫీజు	నెలకు రూ. 150/-	నెలకు రూ. 50/-
ఎగ్జామినేషన్ ఫీజు	మొదటి ప్రయత్నపు కొరకు రూ. 100/- తరువాతి ప్రయత్నాల కొరకు రూ. 200/-	మొదటి ప్రయత్నపు కొరకు రూ. 25/- తరువాతి ప్రయత్నాల కొరకు రూ. 50/-
హాస్టల్ ఫీజు	రూ. 250/- వారము చొప్పునలేదు	రూ. 250/- వారము చొప్పునలేదు
యూనిఫారం ఫీజు	రూ. 100/-	లేదు

మహిళా అభ్యర్థులకు ట్యూషన్ ఫీజు లేదు

నెలకు రూ. 100 చొప్పున బాలికలు మరియు బాలుర కొరకు విడి హాస్టల్

కేంద్ర ప్రభుత్వ నియమాల ప్రకారం 10వ తరగతి మెరిట్ ప్రాతిపదికన మరియు రిజర్వేషన్ పాలసీ ఆధారంగా ఎంపిక ఉంటుంది. దరఖాస్తుల చివరి కొరకు తుది తేది: 10-02-2024

గమనిక: పై అన్ని కోర్సులు విజయవంతంగా పూర్తిచేసిన ట్రైనీలకు NCVT సర్టిఫికేట్ అందజేయబడుతుంది మరియు విజయవంతంగా పూర్తిచేసిన ట్రైనీలకు 100% ప్లేస్‌మెంట్ సహకారం మేము అందిస్తాము.

అడ్మిషన్ కొరకు సంప్రదించు నంబర్లు: NSTI(R): 9014120757,8142636289,8885830994

పెద్ద ఎల్కిచర్లలో చిరుత మృత్యువాత

షాద్‌నగర్, ఫిబ్రవరి 3: అనుమానాస్పద స్థితిలో ఓ చిరుత పులి మృత్యువాత పడింది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా చౌదరిగూడ మండలం పెద్ద ఎల్కిచర్ల గ్రామ పరిధిలో శనివారం వెలుగుచూసింది. స్థానికులు, అటవీ శాఖ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద ఎల్కిచర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతంలో చిరుతపులి కళేబరం కనిపించింది. ఐదారు రోజుల క్రితం మృతి చెంది ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. కారణాలు తెలియాల్సి ఉన్నది.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును
మరియు అన్ని కులముల పెండ్లి
సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy,
Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను

★రెడ్డి:28 Yrs, 5'5", B.Tech, SWE Hyd, 30 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★కాపు:26 Yrs, 5'7", MBA, SWE, Hyd, 17 Lakhs P/A తగిన వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★మున్నూరు కాపు:33 Yrs, 5'11", MS USA, 315 K P/A, Green Card Holder గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★పద్మశాలి:31 Yrs, 5'11" B.Tech, MBA (IIM), SWE, Hyd, 18 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★బ్రాహ్మణ్:31 Yrs, 5'11", M.Tech SWE, Hyd, 10 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 9030315599

★ముదిరాజ్:32 Yrs, 5'7", MBA, SWE, Hyd, 10 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229

★వైశ్య:33 Yrs, 5'8", MSc, Bits Pilani, SWE, Bangalore, 30 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

★మాల:30 Yrs, 5'9", M.Tech, Own Company, 25 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777

★మాదిగ: 35 Yrs, 5'7", Pharma D, MBA, SWE, 70K P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999

★2nd Match: 36 Yrs, 5'9", MBBS, MD, Govt. Doctor, 1 Lakhs P/M, వరుడుకి తగిన వధువు కావలెను. 9030315599

వరుడు కావలెను

★రెడ్డి:28 Yrs, 5'3", B.Tech, Sr.SWE, Hyd, 22 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777

★కాపు:28 Yrs, 5'3", M.Tech, (IIT), B.Tech (NIT), SWE, Hyd, 13 Lakhs P/A వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

★మున్నూరు కాపు:26 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 10.5 Lakhs P/A వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★పద్మశాలి:27 Yrs, 5'3", B.Tech, SWE, Hyd, 8 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

★ముదిరాజ్:28 Yrs, 5'4" MBBS, MD, Doctor వధువుకి Doctor వరుడు కావలెను. 9030315599

★బ్రాహ్మణ్స్:27 Yrs, 5'4",(CA) Chartered Accounts చేసిన వధువుకి CA చేసిన వరుడు కావలెను. 9248064777

★వైశ్య: 34 Yrs, 5'3" B.Tech, SWE, Hyd, 24 Lakhs P/A వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999

★మాల: 23 Yrs, 5'5", B.Tech Pvt. Job, 20,000/- PM వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

★మాదిగ: 26 Yrs, 5'4", B.Tech, (IT), M.Tech, SWE, Hyd, 10L P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

★2nd MATCH ముదిరాజ్: 33 Yrs, 5'3", M.Pharmacy, Medical Coding, 25,000/- PM వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229

కళ్యాణ వేదికలు

★T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D.Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273

★గౌడ వివాహ వేదిక: For all Casts. Contact Personally. Ph: Ashok Goud - 8309610858, Anjaiah Goud - 9985509147

★మైత్రి రెడ్డి Matrimoney: Only for Reddy's. Local/Abroad/ Doctors/ Engineers/ Business Matches చూడబడును. Fast Settlement. Hyd. L.B.Nagar. 8897213126/8019468462

వధువు కావలెను

★ BC: 48 Years, Fair, Tall, Handsome ఇంజినీర్ వరుడికి తగిన ప్రేమాభిమానాలతో జీవితం పంచుకోగల స్త్రీ కావలెను. (విడో/డైవర్సీ/సపరేటెడ్/సమస్యలు) కుల ప్రసక్తి లేదు. ఫోన్: 9959995401

★ కుల ప్రసక్తి లేదు: 5'9", B.Tech, MBA, 30 Years in Hyd, 15 Cr. ఆస్తి గల ఉన్నత కుటుంబానికి ఆర్య వైశ్య వరునికి సంప్రదాయమైన సరి అగు అందమైన వధువు కావలెను. ఫోన్: 9032006001

4 లైన్ల ప్రకటనకు
500/- (+ GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857